# కర్నూలు | నంద్యాల
# వార్త

4 ఆగస్టు 2025 | సోమవారం | పేజీలు 4


# భక్తులతో.. శ్రీశైలం సందడి



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు03, ప్రభాతవార్త**

అష్టధశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తి పోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు.ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

## వైద్యశాలలను తనీఖీ.. చేసిన జిల్లా కలెక్టర్



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు03,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజాకుమారి ఘనియా ఆదివారంనాడు శ్రీశైలం పి.హెచ్.సి వైద్యశాల మరియు సుండిపెంట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనీఖీలు చేసారు.ఈక్రమంలోనే వైద్యశాలల నిర్వహాణా,సిబ్బంది వివరాలు,వైద్యశాలకు వచ్చే రోగుల వివరాలు,ఔషదాల వివరాలు,రోగులకు అందుతున్న సేవలు తదితర వంటి వాటిని అక్కడి వైద్యులను అడిగితెలుసుకొని,రికార్డులను పరిశీలించారు. తదుపరి కలేక్టర్ మాట్లాడుతూ.. రా ష్ట్ర ప్రభుత ్వం పేదల వైద్యానికి అదిక నిదులు ఖర్చు చేస్తు వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.శ్రీశైలంలోని ప్రాధమిక హెల్త్ సెంటర్,కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో పనిచేసే వైధ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని చెప్పారు.పిహెచ్‌సిలో గర్బవతులకు అన్ని వసతులు కల్పించి కాన్పుల సంఖ్యాను పెంచి ప్రతి ఒక్కరు సుఖ ప్రసవంగా గావించే విధంగా చూడలన్నారు.అదే విధంగా ప్రతి వార్డులో అని న రకాల పరికరాలు ఉన్నాయా లేదా అని ఏమైన సమస్యలు ఉన్నాయా అని వైద్య సిబ్బందిని,రోగులకు అడిగితెలుకునా న్నరు.వైద్యశాలలో పనిచేసే వైధ్యులు,సిబ్బంది మంచిగా ప్రజలకు సేవలందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కొరారు.



# గుండె..గు'బిల్లు'..!




- అధిక విద్యుత్ బిల్లులతో..
- నిరుపేదల జేబులకు చిల్లు..!
- సిబ్బంది నిర్లక్ష్యమే కారణం..

**కరెంట్ ముడితే షాక్ కొట్టడం ఎక్కడైనా సహజం.. కానీ విద్యుత్ బిల్లు చూస్తేనే షాక్ కొట్టినట్లవుతోంది..అధిక విద్యుత్ బిల్లులతో నిరుపేదల జేబులకు చిల్లు పడుతోంది..ఒక్కసారి విద్యుత్ బిల్లు చూస్తే గుండె గుబులు అవుతోందని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం అనాలోచితమైన కారణమని తెలుస్తోంది..**

**కోసిగి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

కోసిగి మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ వినియోగదారులకు ఆగస్టు నెలలో విద్యుత్ బిల్లులు వేల రూపాయిలతో రావడంతో అయోమయానికి గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో 1,2 బల్బులతో పాటు ఒక ఫ్యాన్ మాత్రమే వినియోగిస్తుండగా రూ.100ల నుండి 150ల వరకు మాత్రమే బిల్లు వచ్చేదని, కానీ గత మూడు నెలల్లో ఏకంగా రూ. వేలలో బిల్లు రావటం ఏమిటని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లుల సంగతి ఏ ఒక్క గ్రామానికో పరిమితం కాకుండా మండల పరిదిలోని చాలా గ్రామాల్లో ఇదే విధంగా వచ్చాయన్న ఆరోపణ లున్నాయి..మండల కేంద్రమైన కోసిగిలో ఓ నిరుపేద గుడిసెకు దాదాపు రెండువేల రూపాయిలు బిల్లు వచ్చిందని, కేవలం ఇంట్లో ఒక బల్బు, ఫ్యాన్ మాత్రమే ఉందని తెలిపారు. ముఖ్యంగా తన తాము ఉదయం స్థానిక రైలులో పల్లిలు అమ్ముకునేందుకు వెళ్లి రాత్రి పూట తిరిగి ఇంటికి చేరుతుందని, దీంతో విద్యుత్ వినియోగం చేయడం లేదన్నారు. కానీ ఈ ఇంటికి కూడా ఈ ఆగస్టు నెల దాదాపు 3 వేలు బిల్లు రావడం విచారకరమన్నారు. అలాగే కోసిగిలో పలువురు పేదలకు సైతం ఒక్కొక్కరికి దాదాపు రూ.2వేల నుండి 3వేల వరకు బిల్లులు వచ్చినట్లు తెలిపారు. ఇలా మండల పరిధిలోని చాలా గ్రామాల్లో వేలల్లో బిల్లులు వచ్చాయని ఆయా గ్రామాల వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా వేలల్లో బిల్లులు వచ్చిన వారు 200లకు పైగా నిరుపేదలుంటారని తెలుస్తోంది..ఈ బిల్లులు కట్టలేక పేదలు తమ జేబులకు చిల్లులు పడుతున్నాయని, ఇక విద్యుత్ వద్దురా బాబూ అనుకోవల్సి న పరిస్థితి ఏర్పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, విద్యుత్ బిల్లులు తగ్గించాలని కోరారు. ఈ బిల్లుల విషయంపై జిల్లా స్థాయి విద్యుత్ శాఖ అధికారులు కూడా ఏమి చేయలేమని చేతులెత్తుతునా న్నరు..

## శ్రీశైల మల్లన్న సేవలో ప్రముఖులు



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు03,ప్రభాతవార్త :**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు ఏపి హైకోర్టు కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధిరాజ్ సింగ్‌ఠాకుర్ సతిసమేతంగా మల్లన్న దర్శనార్ధమై శ్రీశైలంకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ ఈఓ యం.శ్రీనివాస రావు,అర్చకస్వాములు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అదే విధంగా నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి ఘనియా దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అధికారులు సాదర స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఇరువురి ప్రముఖులకు అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్ధ ప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహూకరించారు.



# శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్లు.. మూసివేత..!

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు03,ప్రభాతవార్త**

శ్రీశైలం డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లు ఆదివారంనాడు జలాశయం ఇంజనీర్లు మూసివేశారు.వరద ప్రవాహం తగు ్ముఖం పట్టడంతో నీటినిల్వలు గరిష్టస్థాయిలో ఉంచారు.గత నెలలో 22వ తేదిన రెండవ మారు రిజర్వయర్ 2 గేట్లను తెరచి దిగువ సాగర్‌కు నీటిని ఇంజనీర్లు విడుదల చేసారు.ఈక్రమంలోనే వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహ వేగం పెరగడంతో డ్యాం 8 గేట్ల వరకు తెరచి నీటిని విడుదల చేసారు.రిజర్వయర్ వచ్చిచేరుతున్న ఇన్‌ఫ్లోలు తగ్గడంతో గేట్ల సంఖ్యాను కూడా తగ్గించుకుంటు రావడం జరిగింది.వరద ప్రవాహం ఉండడంతో 12 రోజులపాటు గేట్లను తెరచి నీటిని సాగనంపారు.కాగా ఎట్టకేలకు వరద తగ్గడంతో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి అన్ని గేట ్లను మూసివేశారు.ఈక్రమంలోనే 3 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి స్పిల్‌వే గుండా 60,924 క్యూసెక్కుల నీరు,విద్యుత్ ఉత్పత్తి గుండా 30,894 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 25,662 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫో ్లగా వచ్చిచేరుతుంది.డ్యాం నీటిమట్టం 3గంటల సమయానికి 885.00 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 215.8070 టియంసిలుగా ఉంది.శ్రీశైలం కుడి,ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత ్త్తిని జేన్‌కో అదికారులు గావిస్తున్నారు.



## కరుణించని వరణుడు .. ఎండిన ఉల్లి పంటలు

- వేలాధి ఎకరాలల్లో సాగు చేసిన రైతులు
- ఆశలన్నీ నీరుగారాయని .. అన్నదాత అక్రోశ

**కోడుమూరు,ఆగష్టు 3, ప్రభాతవార్త ః**



ఊరించిన వానలకు.. గంపెడు ఆశలతో వేలాధి ఎకరాలల్లో సాగు చేసుకున్న ఉల్లి రైతులకు ఆదిలోనే హంస పాదు అన్న చందంగా కురవని వానలకు వేసిన పంటలన్నీ ఎండి పోయిన స్థితికి చేరడంతో అన్నదాత గుండెలు చెరువయ్యాయి. ప్రతి ఏటా వర్షాదారం కింద కోడుమూరు మండలంలో భారీ ఎత్తున ఆయా గ్రామాలల్లో ఉల్లి పంటలను సాగు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ పంటలను మండలంలోని ఒక్క వెంకటగిరి గ్రామంలోనే దాదాపు రెండువేల ఎకరాలకు పైగా సాగు చేసుకున్నారు. ఇలా ప్రతి ఇక్కడి రైతులంతా ఏటా ఉల్లి పంటలపై ప్రత్యేక దృష్టినిన సారిస్తున్న విషయం తెలిసిందే. ఇదే మాదిరిగానే మండలంలోని ఆయా గ్రామాలల్లో ఈ ఏడాది మూడు నుంచి నాలుగువేల ఎకరాలకు పైగా సాగు చేసుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచే వరుణదేవుడు చూపిన కరుణతో ఇక్కడి రైతాంగమంతా పదును ఆరిపోతుందన్నా .. ఆత్రుతతో ఉల్లి పంటలకు లక్షలాధి రూపాయలు పెట్టుబడులు పెట్టారు. మరి కొంత మంది పొలంలో పదునుల్లేక పోయినా ఒట్టి భూముల్లోనే ఉల్లి పంటలను నాటుకున్నారు. అయితే వారి ఆశలన్నీ వరుణ దేవుడు కాటేయ్యడంతో వేసిన పంటలన్నీ ఎండి పోయిన స్థితికి చేరాయి. ఈ రోజు కాక పోయినా రేపైనా చినుకు రాలుతుందని ఆశించినా .. కురవని చినుకు కోసం రోజులెక్కలెడుతూ ఆకాశం వైపు చూస్తూ కళ్లు కాయలు చేసుకోవడం తప్పా ... వారు ఎదురు చూసే చినుకు రాలట్లేదు. దీంతో కళ్లేదుటే ఎండి పోతున్న ఉల్లి పంటలను చూసుకుంటున్న రైతులు వాటిని ఎలాగైనా కాపాడు కునే వారి ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. కొంత మంది రైతులు వాటర్ టా ్యంకర్లతోను, వారి పొలాల దగ్గర ఉన్న వంకలల్లో నిలువ ఉన్న నీటిని తెచ్చుకొని కాపాడుకుంటున్నగా మరి కొంత మంది రైతులు కాలువల ఉన్న నీటిని పైపుల ద్వారా ఇంజన్లుతో తోడుకుంటూ వారు పడే కష్టాలు అగమ్యగోచరంగా మారాయి. ఈ పంటలను సాగు చేసుకునే రైతులు ఉల్లి నార్లను ఒక బెడ్డుకు రూ.5వేల ప్రకారంగా చెల్లించి ఎకరాకు ఒక్కొక్క రైతు రెండు నుంచి మూడు బెడ్ల వరకు నార్లను తీసుకొచ్చి నాటుకున్నారు. ఈ ఉల్లి నార్లన్నీ ఆయా ప్రాంతాల నుంచి వ్యయప్రయాసాలతో తెచ్చుకొని నాటు ్ల వేసుకున్నారు. ఈ పంటను విత్తుకొవడానికి కూలీలకు ఒక్కొక్కరికి రూ.400,నుంచి 500లకు మాదిరిగా చెల్లించి ఎంతో శ్రమతో పంటలను నాటుకున్న అన్నదాతకు నేడు వారి కష్టాన్ని వరుణదేవుడు కరుణ చూపక పోయింది. ఇలా ఎంతో ఖర్చులను భరించి పంటలను సాగు చేసుకోవడంతో పాటు భారీగా ఎరువులను కూడా వినియోగించారు. ఊరించిన వానలకు గత ఏడాది కంటే ఈ ఏడాది రైతులు పెద్ద ఎత్తున ఉల్లి పంటలను విత్తుకున్నారు.

**ఎండిన పంటలకు వానలొచ్చినా .. ఫలితం లేదు ః** ఎంతో ఆశతో ఉల్లి పంటలను సాగు చేసుకున్నాం .. ఉల్లి నాట్లను నాటి నప్పటి నుంచి వానలు కురవలేదు .. దీంతో పంట అంతా ఎండి పోయిందని కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన గాలెన్నగారి గిడ్డయ్య అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఎండిన పంటలకు ఇక వానలు కురిసినా ఫలిత ముండదని, ఈ పంటను సాగు చేసుకునేందుకు తాను కోడుమూరులోని ఎస్.బి.ఐ బ్యాంకులో తాకట్టు పెట్ట లక్ష రూపాయలు రుణం తీసుకున్నానన్నారు. అలాగే తమ గ్రామంలోని మరోకరి నుంచి మరో లక్ష రూపాయలను అప్పు చేశానని నిట్టూరుస్తూ బాధను వ్యక్త పరిచాడు.

**ఉల్లి పంటలకు ఇన్సూరెన్స్ కల్పించండి ః** ఏటా ఉల్లి పంటలను సాగు చేసుకునే తమకు పకృతి వైపరిత్యాల మూలంగా తీవ్రంగా నష్ట పోతున్నామని కోడుమూరుకు చెందిన నాగశేషు ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ పంటలకు కూడా ప్రభుత్వాలు ఇన్సూరెన్ ్స కల్పించి ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నాడు. ప్రతి ఏటా తాము సాగు చేసుకుంటున్న పంటల నుంచి ఏనాడు ఆశించిన మేరకు దిగుబడులు సాధించల్లేక పోతున్నామన్నారు. అందుకే ఉల్లి పంటలతో నైనా తమ బతుకులు తెల్లవారుతాయనే ఆశిస్తే వీటికి తోడు తమను కురవని వానలతో మరింత ఇబ్బందులను కలుగుజేస్తున్నాయని అందుకే తమ ఇబ్బందులుపై ప్రభుత్వం స్పందించి ఉల్లి పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# త్వరలోనే సింగపూర్ పర్యటన ఫలితాలు..

**: 5 సంవత్సరాల లోపల 20 లక్షల ఉద్యోగాల కల్పపరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**



**కర్నూలు హాస్పటల్, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి గా తాము జరిపిన సింగపూర్ పర్యటన సత్ఫలితాలు త్వరలోనే కనిపిస్తాయని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఆదివారం ఉదయం స్థానిక మౌర్య హోటల్ ఫంక్షన్ హాల్ లో మంత్రి టి.జి. భరత్ మీడియా సమావేశంలో మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో జరిగిన సింగపూర్ పర్యటన విజయవంత మైనదని తెలిపారు. సింగపూర్ పర్యటనలో ప్రస్తుత అధ్యక్షులు మరియు గత అధ్యక్షులతో పాటు అక్కడ వ్యాపారస్తులతో, బిజినెస్ మ్యాగ్నెట్లతో సమావేశాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు తీసుకు రావడానికి ప్రయత్నం చేశామని తెలిపారు. 2019 సంవత్సరం తర్వాత ఏర్పడిన ప్రభుత్వం వలన ఆంధ్రప్రదేశ్‌పై సింగపూర్ కు వ్యతిరేక భావం వచ్చినదని ..ఆవ్యతిరేకతను పోగొట్టడానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి లోకేష్ బృందం మూడుసార్లు బిజినెస్ మాగ్నెట్లతో, పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించామని.. ఈ సమావేశాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న వ్యతిరేక దృష్టిని తొలగించ గలిగామని తత్ఫలితంగా రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కు మంచి సత్ఫలితాలు పెట్టుబడుల రూపంలో వస్తాయని తెలియజేశారు. ఇక ఓర్వకల్లులో రిలయన్స్ కంపెనీ పెట్టుబడులు పెట్టుతున్నదని తెలిపారు. పైలట్ ట్రైనింగ్ కోర్సులు చేసిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే కోయంబత్తూర్ కంపెనీ ఓర్వకల్లుకు వచ్చిందని ఇప్పుడు బాంబే కంపెనీ కూడా వస్తున్నదని కావున పైలట్ కోర్సులు నేర్చుకోవాలని మంత్రి తెలిపారు. ముచ్చుమరి నుండి ఓర్వకల్లు హబ్ కు నీటిని తీసుకొచ్చే పనులు 90 పైగా పూర్తయ్యాయని.. పలు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి పారిశ్రామిక అభివృద్ధికి కృ ృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వలన ఓర్వకల్లు లో ఉన్న ఎయిర్పోర్టు, ఇండస్ట్రియల్ కారిడార్ తో పాటు జిల్లా కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. త్వరలో దేశంలోనే అత్యున్నత సౌకర్యాలు మరియు ఇన్సెంటివ్ ల ప్రకటన రాష్ట్ర ప్రభుత్వం చేయబోతున్నదని. దశాబ్దాల నుండి చర్చకు ఉన్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు త్వరలో పూర్తి అయిపోతుందని తెలియజేశారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఉన్న వలసలు ఆపటానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. మూతపడుతున్న చిన్న తరహా పరిశ్రమలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి వాటిని నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తద్వారా వలసలు ఆపే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని టిడ్కో గృహాలను త్వరలో నివాసయోగ్యంగా మార్చి ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇక హైకోర్టు బెంచ్ కర్నూలుకు వచ్చే ప్రక్రియ వేగంగా సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు లిక్కర్ స్కామ్ లో పాలుపంచుకోవడం వలన రాష్ట్రానికి తీవ్రంగా ఆర్థిక నష్టం జరిగిందని వారిపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. వారు ఇమెయిల్ ద్వారా సింగపూర్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ గురించి చెడుగా ప్రచారం చేశారని, ముఖ్యమంత్రి వయసు మీరిపోయారని మరియు మహిళా ప్రజాప్రతినిధులను నీచంగా విమర్శించే చర్యలు చేస్తున్నారని.. భవిష్యత్తులో వారికి ఇప్పుడు ఉన్న 11 స్థానాలు కూడా ఉండవని తెలియజేశారు

# మాయమవుతున్న.. మట్టి పాత్రలు..!

- ఉపాధిలేక కుమ్మర్ల కష్టాలు.
- కనుమరుగవుతున్న కుమ్మర వాములు, సారెలు
- కానరాని.. ప్రభుత్వ ప్రోత్సాహకాలు

**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి:**



**వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కుమ్మరి కులస్థుల మట్టి వాసనలు కనుమరుగవుతున్నాయి. మట్టి కుండలు వెతికిన కానరాని పరిస్థితి. ఒకప్పుడు కుమ్మర్లు చేసిన మట్టి కుండలు లేని ఇల్లు లేదంటే అతిశయోక్తికాదు.రాతియుగంలో పచ్చి మాంసం తినే కాలంలో కుమ్మరులు కుండ కనిపెట్టి, ఆహారం వండుకుని తినడం నేర్పించారు.కుమ్మరులు ప్రాచీన కాల ఇంజనీర్లు. ఇప్పుడు మట్టి పాత్రలు ఉన్నాయంటే ఆశ్చర్యం. కాలంతో పాటు పరిస్థితులు మారిపోయాయి. మట్టి కుండల స్థానంలో అల్యూమినియం, స్టీలు, రాగి, కంచు, ప్లాస్టిక్ తో తయారు చేసిన పాత్రలు దర్శనం ఇస్తున్నాయి. మరి ధనవంతుల ఇళ్ళలో వెండి, బంగారు గ్లాసులు, పల్లెంలు వాడుకలోకి వచ్చాయి. గ్రామాల్లో కులవృత్తులు కోల్పోయి కుమ్మర్లు ఉపాధిలేక అవస్థలు పడుతున్నారు. చేసిదేమిలేక ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పల్లెలను వదలి పట్టణాలకు చేరుకుంటున్నారు..!**

గ్రామాల్లో కుమ్మర వాములు మటుమాయం అయ్యాయి. సారా, సలుప చప్పుళ్ళు విందామన్న అవకాశం లేకుండా పోయింది. కుమ్మరి వాముల మంటలు, పొగలు ఆసలే లేవు. గ్రామగ్రామాన ఉన్న కుమ్మరి వాముల ఆనవాలు లేకుండా పోయాయి. విక్రమాదిత్య మహారాజును ఓడించిన శాలివాహన చక్రవర్తి వంశీకులైన కుమ్మరులు దేశ వ్యాప్తంగా గణనీయ జనాభా ఉంది. తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతోపాటు దేశంలో 773 జిల్లాల్లో కుమ్మర్లు గణనీయంగా ఉన్నారు. పంజాబ్, హర్యానా...


• వివరాలు 2లో


**బజారప్ప కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి (రిటైర్డ్ హెడ్ మాస్టర్):**



ప్రభుత్వం కుమ్మర వృత్తి దారులకు ఆధునిక పద్ధతుల్లో శిక్షణ ఇచ్చి కుమ్మరుల వృత్తి నైపుణ్యం పెంపొందించాలి.రైతు బజార్లో కుండలు అమ్ముకునే సౌకర్యం కల్పించాలి. అదే విధంగా ప్రభుత్వాలు ఈ వృత్తులను చేయూతనిచ్చేందుకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి బాసటగా నిలవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

**సోమేశు కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు:**



పెద్దలు మట్టి పాత్రలను ఉపయోగిస్తూ ఆయురా రోగ్యాలతో జీవించేవారు నేడు కుమ్మర్లకు ప్రభుత్వాలు సరైన రీతిలో సహకారం అందిచక పోవడంతోఈ అనేక రకాల పాత్రలు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కుండల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని కోరారు.

**బంటుమిల్లి లింగన్నకుమ్మరి కులస్థుడు:**



ప్రతి గ్రామంలో కుమ్మరు లకు కుండలు తయారు చేసుకుందుకు ఎకరా పొలాన్ని కేటాయించి ఆర్థిక సహాయం అందిస్తే కనుమరుగవుతున్న మట్టి కుండలను బావి తరాలకు అందించవచ్చని అన్నారు

## నాగటూరు ఎత్తిపోతల పతకం మరమ్మత్తు చేపట్టాలి

- అవినీతికి పాల్పడుతున్న కమిటీ వైదొలగాలి
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నందికొట్కూరు,ఆగష్టు 3,ప్రభాతవార్త:**

శ్రీశైలం ప్రాజెక్టు కింద సర్వస్వం కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు 1997లో నేను ఎమ్మెల్యేగా సమయంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో చర్చించి ఫేస్-1 కింద 4900 ఎకరాలు, ఫేస్-2లో 4500 ఎకరాలకు సాగునీరు అంధించేం దుకు నాగటూరు ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడం జరిగిందని అప్పటి నుండి రైతులకు నీరు అంధించడం జరిగిందని సీనియర్ నాయకులు మాజీ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు నాగటూరు ఎత్తిపోతల పథకం వద్ద మోటార్లు, వైర్లు, పైపులు దొంగలించారని, నేడు కనీసం మరమ్మత్తులకు నోచుకోవడంలేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, పర్యవేక్షణకు ఏర్పాటు అయి కమిటీ అవినీతికి పాల్పడుతు, మరమ్మత్తుల పేరిట రైతుల నుండి వేలకు వేలు వసూలు చేసి రైతులను ముంచుతున్నారని ఆయన మండిపడ్డారు. కమిటీ నిర్వాహాకులు తమకు చేత కాకుంటే పట్టణంలోని పటేల్ సెంటర్ ఎత్తిపోతల పథకం తాళాలు ఇవ్వాలని నూతన కమిటీ రైతుల కోసం పని చేస్తుందన్నారు. పర్యవేక్షించాల్సి న అధికారులు అందుబాటులో ఉండడంలేదని ఇప్పటి కైన అధికారులు స్పంధించి ఎత్తిపోతల పతకం మరమ్మత్తులు చేపట్టి రైతులను ఆదుకోవాలని, రైతులు పడుతున్న కష్టాలను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబబు దృష్టికి తీసుకొని పోయిందని బైరెడ్డి తెలిపారు. అనంతరం వివిధ మండలాల నుండి వచ్చిన రైతులు రైతులు పడుతున్న తీవ్ర ఇబ్బందులను కమిటీ నిర్వాహాకులు కాని అధికారులు కాని పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు పల్లె రఘునాథ్‌రెడ్డి, శ్రీనువాసులునాయుడు, బద్దుల మురళీ కౌన్సిలర్ చాంద్‌బాష, ఆశోకరత్నం, గుణశేఖర్‌రెడ్డి, బిచ్చన్న, జయరాముడు, రైతులు సత్యనారాయణరెడ్డి, భూషిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పగిడ్యాలలో పునాదులకు పరిమితమైన తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం..!

**– జిల్లాఅధికారులు స్పందించి నిర్మాణపు పనులు పూర్తిచేయించాలనీ విజ్ఞప్తి**



**పగిడ్యాల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** " సమాజమే దేవాళయం ప్రజలే దేవుళ్లు " ప్రజల వద్దకు పాలన తీసుకుని రావాలనీ నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శ్రీకారం చుట్టారు. గ్రామాలలో రెడ్డి, కర్ణాలు రాజకీయంగా సమాచంలో చాలా ప్రభావితం చేస్తున్నారనీ తలించిన ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రెడ్డి, కర్ణాల వ్యవస్థను రద్దుచేసి పరిపాలన సౌలభయం కోసం 1985లో మండల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మండల స్థాయిలో మండల అభివృద్ధి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ఉపఖజానా కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ప్రభుత్వంకు సంబంధించిన కార్యాలయాలతో పాటు తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే మండల అభివృద్ధి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఉపఖజానా కార్యాలయంకు సంబంధిన సొంత భవనాలు నిర్మాణం చేపట్టారు. నిర్మాణంలో ఉన్న కారణంగా అద్దెభవనాలలో కొంత కలం కార్య క్రమాలు నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన భవ నిర్మాణాలు పూర్తికాగానే అధికారులు కార్యాక్రమాలు ప్రారంభించడం జరిగింది. అయితే తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రము భవన నిర్మాణం చేపట్టకపోవడంతో కొంత కాలం అద్దెభవనాలలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం నిర్వహించడం జరిగింది. కొంత కాలం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని ఇక గదిలో కొనసాగింది. ఉపఖజానా కార్యాలయం భవనం నిరుపయోగంగా ఉండటంతో పోలీస్‌స్టేన్‌ను వినియోగించుకొన్నారు. పగిడ్యాల పోలీస్‌స్టేషన్ పై పీపుల్స్‌గెరిల్లా దళం డాడీ చేయంతో ఉపఖజానా కార్యాలయం నుండి పగిడ్యాల పోలీస్‌స్టేషన్‌ను మార్చడంతో 2002 నుంచి ఉపఖజానా కార్యాలయ భవనంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం కొనసాగుతుంది. సొంత భవనం నిర్మాణం కోసం పలుమార్లు పునాదులు తీయడానికి మార్కింగ్ ఇచ్చారు. కానీ నిర్మాణానికి నోచుకోలేదు. ఎట్టకేలకు 2023 వేసవిలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం భవన నిర్మాణం కోసం రూ. 1350000లు నిధులు మంజూరు కావడంతో నిర్మాణం పనులు కాంట్రాక్టర్ చేపట్టారు. పిల్లర్సు వేసి బేస్‌మట్టం వరకు చేశారు. నిర్మాణం మా త్రం అర్థాంతరంగా నిలిచిపోవడంతో ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఉపఖజానా కార్యాలయ భవనంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం కొనసాగుతుంది. అయితే ఆభవనం పైపెచ్చులు ఊడిపడటంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోన చెందుతున్నారు. కావున జిల్లా అధికారులు స్పందించి అర్థాంతరంగా నిలిచిపోయిన తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం నిర్మాణం పనులు పూర్తిచేయాలనీ గ్రంథాలయం వచ్చే పాఠకులు ప్రజలు కోరుతున్నారు.



## మాయమవుతున్న.. మట్టి పాత్రలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** యు.పి , బీహార్, బెంగాల్, గుజరాత్, కర్నాటక లలో కుమ్మరి కులస్థులు అధికంగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కుమ్మరి కులస్థులను వెనుకబడిన తరగతుల్లో జి.సి బి నెంబర్8 కింద పరిగణిస్తున్నారు. కర్నూలు జిల్లా అంతటా కుమ్మర్లు ఉన్నారు. వీరి ప్రధాన వృత్తి కుండల తయారీనే. తరతరాలుగ ఈ వృత్తినే నమ్ముకొని ఇంటిల్లిపాది ఆధారపడి జీవించే వారు. మట్టితో కుండలు తయారీ చేసి, వాటి అమ్మకం ద్వార వచ్చే ఆదాయంతో జీవించేవారు. కటిక దారిద్ర్యంతో సహవాసం చేసేవారు. అయినా కులవృత్తిని నమ్ముకుని తరతరాలుగ జీవిస్తున్నారు. కుమ్మరి వృత్తి అది వృత్తే కాదు. అది ఒక కళ వారిని కులవృత్తుల వారిగానే కాకుండ కళాకారులుగా పల్లెల్లో చూసేవారు. గౌరవించే వారు. కర్నూలు జిల్లాలో తయారయ్యే కుండలకు మంచి పేరుండేది. మంచి మన్నికతో పాటు చూసేందుకు ఎంతో అందంగా ఉండేవి . కర్నూలు పట్టణ సమీపంలోని చిన్న టేకూరు, పెద్ద చేకూరు, ఉలిందకొండ, ఎల్. కాట్రాల, నర్సాపురం, ధోన్ చనుగొండ్ల, కోడుమూరు చను గొండ్ల, రామకొండ, రామదుర్గము , పేండేకల్లు తదితర వందలాది గ్రామాల్లో కుండలు తయారు చేసేవారు. ఇప్పటికీ వేళ్ళ మీద లెక్కపెట్ట కలిగే పల్లెల్లో కుమ్మర్లు తమవృత్తిని కోనసాగిస్తున్నారు. కుల వృత్తిని నమ్ము కొని జీవించే వారికి ప్రభుత్వ ప్రోత్సహకాలు కరవయ్యాయి. గతంలో ఖీఆదరణఖీ పథకం అమలు చేసినప్పటికీ కుమ్మర్లకు ఒరిగిందేమిలేదు. దీంతో కుండల తయారీ కనుమరుగవుతుంది. శాలివాహన సమాఖ్య ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ప్రయోజనం శూన్యం. జిగటమట్టి భూమిని కేటాయించే పరిస్థితి లేదు. జనంత మట్టిపాత్రలపై మోజు తగ్గిపోవడంతో కుండల తయారీ కుండా కుంటుబడి పోయింది. మట్టి కడవల స్థానం8 అల్యూమినియం, ప్లాస్టిక్ బిందెలు వచ్చాయి. పప్పు వండి ఆటకెల స్థానంలో కుక్కర్లు, కలిపెట్టి అన్నం ఉడికించె కుండల స్థానంలో మెటల్ పాత్రలు వాడకం అధికమైంది. దీంతో కుమ్మరి వాళ్ళు కూడా జీవనోపాది కోసం ప్రత్యామ్నయ మార్గాలు వెతుకుతూ ఊర్లు వదులుతున్నారు. పల్లెల నుండి పట్టణాలకు పయనిస్తున్నారు. డోన్ , పత్తికొండ , వెల్దుర్తి తదితర ప్రాంతాలనుండి కర్నూలుకు బతుకు దెరువు కోసం వచ్చి వందలాది కుటుంబాలు ఇక్కడే స్థిరపడ్డాయి. కుర్నూలోని శరీష్ నగర్,బుధవార పేట ప్రాంతాల్లో కుమ్మరోళ్ళు స్థిరపడ్డారు. కుమ్మరోళ్ళు అంటే ఖీసొంగలోళ్ళుఖీ అని పేరొందారు. 30 ఏళ్ళ క్రితం పట్టణ ప్రాంతాలకు వచ్చి సొంగలు, అప్పడాలు, ఒడియాలు తదితర తినుబండారాలను తయారీ చేసి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విక్రయించేవారు. తమ వృత్తిని వదలి వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా స్థిర పడి తమ పిల్లలకు విద్యాబుద్దులు చెప్పించి ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. చిన్నా చితిక వ్యాపారాలు చేస్తు స్థిర పడ్డారు. ఫైనాన్స్ వ్యాపారాలు చేస్తున్నారు కొందరు ప్రత్నామ్నాయ మార్గాలు.చూసుకున్నప్పటికీ కలిసి రావడం లేదు. దినసరి కూలీలుగా, ఆటో కార్మికులుగా జీవనం వెళ్లదీస్తున్నారు చలి చాలని జీతాలతో పట్టణాల్లో అయోమయ జీవితం గడుపుతున్నారు. ఇల్లు గడవక పిల్లలను చదివించుకోలేక అర్థాలికలితో అలమటిస్తున్నారు. మట్టిపాత్రలకు గిరాకీ తగ్గిపోయి కొన్నింటికీ మాత్రమే డిమాండ్ ఉంటుంది. వేసవిలో కూజాలు కుండలు చల్లటి నీళ్ళ కోసం వినియోగదారులు సహజ శీతల పానీయం కోసం కొంటున్నారు. కార్తీక మాసంలో, దీపావళికి దీపంతాలకు డిమాండ్ ఉంటుంది . ఈ మధ్య కాలంలో చికెన్, మటన్ ఇతర నాన్ వెజ్ పేరిట కుండ బిర్యానీలు కు మంచి గిరాకీ ఏర్పడింది. అలాగే మట్టి గ్లాసుల్లో టీ, కాపీలు హోటళ్లలో సర్వ్ చేయటం మనం చూస్తున్నాం. గతంలో విస్తృత మార్కెట్కతో పోల్చితే మన ఇళ్ళలో వాడే వస్తువుల్లో 99 శాతం అల్యుమినియం, స్టీల్ పాత్రలే ఉంటాయి. ఒక్క శాతం కూడ మట్టి పాత్రలు ఉండవు, ఉంటే కూజా, కుండ తప్ప, కుమ్మర్లు కూజా,కుండల తయారీతో నే బ్రతకలేరు కదా! ప్రత్యమ్నాయం చూసుకోవాల్సి ంది.

## అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనం

**– జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు – వెల్దుర్తి మండలంలో 10785 మంది రైతులు మొదటి విడతగా రూ.7.55 కోట్లు రుపాయల లబ్ది పొందుతున్నారు...**

**వెల్దుర్తి, ఆగస్టు3, ప్రభాతవార్త :**



అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనం అని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. మండలంలోని రామళ్లకోట రైతుసేవాకేంద్రంలో ఏఓ అక్బర్‌బాష అధ్యక్షతన నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం ప్రారంభ కార్యక్రమాన్ని ఆయన తెదేపా సీనియర్ నాయకులు బలరాంగౌడ్,తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి, రామస్వామి, రైతులతో కలిసి టివి ద్వార వీక్షించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ రామళ్లకోట గ్రామంలో 528 మంది రైతులు రూ.36.96లక్షల పెట్టుబడి సాయం లబ్దిపొందడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పిఏసిఎస్ రైతు సహాకర పరపతి సంఘం(సొసైటీ)లో పిఎం,సిఎం,డిప్యూటీ సిఎం, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు చిత్రపటానికి సుబ్బరాయుడు నాయకులు, అధికారులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఆగస్టు15న మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. తెదేపా నాయకులు టి.ఇ.బలరాంగౌడ్,సత్రం రామక్రిష్ణుడు, రామక్రిష్ణఆచారి, రామస్వామి, సొసైటీ సభ్యులు కోదండపాణి, రాఘవేంద్రగౌడ్, రైతులు, వెల్దుర్తి సొసైటీ సిఇఓ రామక్రిష్ణుడు, సిబ్బంది పాల్గొన్నారు.

**– గుంటుపల్లిలో సిఎం, మాజీ డిప్యూటీ సిఎం, పత్తికొ ండ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..**

మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో శనివారం ఏపి సిఎం నారాచంద్రబాబునాయుడు,మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి,పత్తికొ ండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు చిత్రపటాలకు గ్రామ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో నాయకులు,రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఈదుల వెంకటరాముడు మాట్లాడుతూ రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసిందన్నారు.రైతులకు అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ పథకం అమలుతో వారి ఖాతాలలో మొదటి విడతగా రూ. 7వేలు నగదు జమ కావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు,నాయకులు జుట్ల వెంకటశేషిరెడ్డి,దామ మాణిక్యం,జెరిపిటి భాస్కర్,జరిపిటి వెంకటేశం,దామ శివనారాయణ,గోగుల శివక్రిష్ణ,దామ జయంతిక,జయన్న,జుట్ల జయన్న రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం శ్రీ భీరప్ప స్వామి ప్రత్యేక పూజలు..!

**: పాదయాత్ర గా వెళ్లిన భక్తులు..**

**పెద్దకడబూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :**



శ్రావణమాసం సందర్భంగా శ్రీ కొండాపురం బీరప్ప స్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన గుడిసె శివన్న ఆధ్వర్యంలో భక్తులు పెద్దకడబూరు నుండి మంత్రాలయం గోశాల సమీపంలో వెలసిన శ్రీ కొండాపురం బీరప్ప స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టారు పెద్దకడబూరు నుంచి కమ్మలదిన్నె జాలవాడి వగరూరు తిమ్మాపురం బూదూరు సూగూరు మీదుగా గోషాల సమీపంలో ఉన్న కొండాపురం శ్రీ భీరప్ప స్వామి సన్నిధికి చేరి సుంకేశ్వరి పూజారి భీరప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దకడబూరు కంబలదిన్నే సుంకేశ్వరి గ్రామాలకు చెందిన కురువ కులస్థులు వచ్చి నైవేద్యము ఏర్పాటు చేసి మెక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో నర్సింహులు రంగన్న నీలకంతప్ప చిన్న వేంకటేశ్వర్లు నాగిరెడ్డి చలపతి కమ్మలదిన్నె లక్ష్మన్న చిన్న నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహ భావం ముఖ్యం..!

**కర్నూల్ హాస్పిటల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :**



కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ విద్యార్థుల మధ్య స్నేహబంధం విద్యార్థుల మధ్య స్నేహ బావం ఎంతో ముఖ్యం అన్నారు" జీవితం లో విద్యార్థి దశ మరుపు రానిదని అందులో స్నేహితుల మధ్య ఏర్పడే అనుభూతులు మరుపురానివి అని అందుకే తోటి విద్యార్థులతో పాటు సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహ బంధాలు బలంగా వుండాలి అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. ఆదివారం మెడికల్ కాలేజీలోని యూజీ హాస్టల్ యందు నిర్వహించిన "ఫ్రెండ్షిప్ డే" కార్యక్రమానికి హాజరై స్నేహం గురించి వివరించి వైద్య విద్యార్థులుగా సమాజానికి ఎంతో సేవ చేయాల్సి ఉందని ఎంతో కష్టపడి ఉన్నత విద్య అయిన వైద్య విద్యలో చేరాక అనవసర విషయాల్లో తెలిసో తెలియకో పాల్గొంటే భవిష్యత్ నాశనం అవుతుంది తెలిపారు. అనంతరం సీనియర్ జూనియర్ విద్యార్థులు హాస్టల్లో మొక్కలు నాటి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూజీ హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటి వార్డెన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.సోమ శేఖర్, అసిస్టెంట్ వార్డెన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వెంకటేశ్వర్లు, పి.ఆర్.ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కడే.. మద్యం తాగాడు.. ఉసురమన్నాడు..!

**– అనధికార కౌంటర్‌లో మద్యం తాగి మృతి చెందాడని బంధువుల ఆరోపణ**

**కోడుమూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త ః**



కోడుమూరు పట్టణంలోని శ్రీలక్ష్మి వైన్స్ షాపు దగ్గర ఆదివారం మద్యం తాగి ఇదే గ్రామానికి చెందిన ఉల్లిగడ్డల బోయ రామాంజినేయులు (38) మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇక్కడి మద్యం షాపు పక్కనే అనిధికారికంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌తో పాటు ఆరు బయటనే మద్యం ప్రియులకు మద్యం సేవించేందుకు కల్పించిన వసతుల మూలంగా మద్యం ప్రియుల ప్రాణాలకు రక్షణల్లేకుండా పోతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఆ కౌంటర్ల దగ్గర గంటల తరపడి మద్యం ప్రియులు అతిగా మద్యం తాగి అక్కడే ఊగిపోతున్నారు. ఇలా అడ్డదిడ్డంగా జరిపే మద ్యం అమ్మకాలపై ఇటు ఎక్సైజ్,అటు స్థానిక పోలీసుల హెచ్చరికలు నామ మాత్రంగా కూడా లేవనే చెప్పాలి. ఇలాంటి వాటిని ఏర్పాటు చేయడంతోనే రామాంజినేయులు దగ్గర ఉన్న డబ్బులతో అతిగా మద్యం తాగి అక్కడే మృతి చెందాడని తెలుస్తోంది. దీనిని గమనించిన మద్యం నిర్వాహకులు వెంటనే శవాన్ని బయటకు తీసుకొచ్చి పక్కన ఉన్న ఒక ఫోటో స్టూడియో ముందు వదిలేశారని మృతిని పక్కనే మద్యం తాగిన వారు, అక్కడి ఫోటో స్టూడియో నిర్వాహకుడు ఈ విషయాన్ని అక్కడకొచ్చిన పాత్రికేయ బృందానికి తెలిపారు. ఇది ఇలా ఉండగా రామాంజినేయులు మద్యం తాగి మృతి చెందాడా .. లేదా మరే ఇతర కారణాలు ఉన్నాయా ..? అనే వాటిపై ఎలాంటి నిర్ధారణల్లేకుండా మృతి చెందడం అనుమానాస్పదంగా మారింది. అనుమానాస్పదంగా మృతి చెందిన వాటిపై పోలీసుల విచారణ,ధర్యాప్తు తప్పని సరిగా చేయాల్సి ఉంది. స్థానిక పోలీసుల దృష్టికి తీసుకుపోకుండా శవాన్ని బంధువులు ఇంటికి తీసుకెళ్లడం గమనార్హం.

## పీఎం, మోడీ కి పాలాభిషేకం

**ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు పట్టణం లో సోమప్ప సర్కిల్ నందు పీఎం కిసాన్ నిధులు విడుదల సందర్భంగా బీజేపీ నాయకులు జిల్లా కార్యదర్శి కౌన్సిలర్ దయసాగర్, గురురాజ్ దేశాయ్, లలీత్ జైన్, కొకన్వీనర్ తొగట నరసింహులు ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బి ఎన్ ఈరన్న, జగ్గాపురం ఈరన్న ఆధ్వర్యంలో పీఎం మోడీ కి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం కిసాన్ 20 వ విడుత 20500 కోట్ల రూపాయలు 9.70లక్షల మంది రైతు ఖాతాలోకి నిధులు జమ చేసినందుకు ప్రజలు తరుపున నరేంద్రమోడీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.అలాగే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తో రాష్ట్రములో 48లక్షల మంది కి కలిపి 7000 రూపాయలు జమ చేయడం జరిగింది. కాబట్టి ఇది కదా రైతు ప్రభుత్వం అంటే అని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వెంకటేష్, వీరేష్,పార్లపల్లె వెంకటేష్,బి ఎల్ నారాయణ,చేనేత శివ,మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,సుభాన్, షబ్బీర్,చాకలి వీరేష్,తలమారి నాగరాజు,చాకలి ఉరుకుందు,ప్రతాప్ పాల్గొన్నారు.

## చిన్నతుంబలంలో లోపించిన పారిశుద్ధం..!

**: పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి : ఇళ్లల్లోకి మురికి నీళ్లు వస్తున్నా పట్టించుకోరా ..?**

**పెద్దకడబూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :**



మండల పరిధిలో చిన్నతుంబలం గ్రామంలో స్థానిక మైనార్టీ కాలనీలో పారిశుద్ధం లోపించి ప్రజలకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నామని గిరిని లైన్ లో చిన్న వర్షం కురిసిన మురికి నీళ్ళు మొత్తం వీధిలో ఆగి ఇళ్లలోకి వస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని మేము పనులు ఎలా చేసుకోవాలని ఈ విషయమై పలుమార్లు పంచాయతీ కార్యదర్శి కి చెప్పినా పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు ఆదివారం విలేకరులకు తెలిపారు. వర్షాకాలం కావడంతో ఇక్కడ నివాసం ఉండే ప్రజలు సరైన కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోగాల బారిన పడుతున్నామని చిన్న వర్షం వచ్చినా ఇళ్ల నుండి బయటకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పిల్లల్ని అయితే బయటకు పంపించేందుకు భయ పడుతున్నామని గత్యంతరం లేక మురికి నీళ్లలోనే తిరుగుతూ పనులు చేసుకుంటున్నామన్నారు. పిల్లలు నీళ్లలో నడుస్తూ స్కూలుకు వెళుతున్నారని తమ పిల్లలకు ఏదైనా అయితే అధికారులే బాధ్యత వహించాలన్నారు. తమ ఇళ్ళ ముందు నీళ్లు నిలువ ఉండకుండా ముందుకు పోయేలా సంబంధిత అధికారులు చర్యలు తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే పారిశుద్య పనులు చేపట్టి ప్రజల రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శి పై ఉందన్నారు. తమ కాలనీ సమస్యలపై ఎంపీడీవో స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకపోతే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

## పోక్సో పాత నేరస్తులకు కౌన్సిలింగ్

**కోవెలకుంట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :**



సర్కిల్ పరిదిలోని ఫోక్సో పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సిఐ హనుమంతు నాయక్ విలేకర్లకు చెప్పారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఇటీవల మైనరు బాలికలపై అగాత్యాలు అదికముగా జరుతున్నాయని వాటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా, డియస్‌పి ప్రమోద్ అదేశాల మేరకు పాత సెక్యువల్ ఫోక్సో నేరస్తులకు కౌన్సింగ్ ఇచ్చామని చెప్పారు.గతంలో ముద్దాయిలుగా ఉన్న సంజామల, కోవెలకుంట్ల, రేవనూరు పోలీసులు స్టేషన్‌ల పరిదిలో ఉన్న వారిని పిలిపించి వారి నడవడికపై అరా తీశామని చెప్పారు. గతంలో మాదిరగా ఉన్నారా లేక వారి ప్రవర్ధన మార్చుకున్నారా అనే రీతిలో కౌన్సింగ్ ఇచ్చామని చెప్పారు అలాగే నిత్యము వారిపై నిఘాఉంటుందని చెప్పారు. గతంలో మాదిరగా ఉంటే వెంటనే రౌడీ షీటు ఓపన్ చేస్తామని చెప్పారు ఈకార్యక్రమంలో కోవెలకుంట్ల యస్ఐ మల్లికార్జునరెడ్డి సంజామల యస్ఐ రమణయ్య, రేవనూరు యస్ఐ భూపాల్‌లు పాల్గొన్నారు.

## అహోబిలం మాజీ సర్పంచ్ వీరభద్రుడు మృతి

**ఆళ్లగడ్డ, ఆగస్టు 3, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ సర ్పంచ్ వీరభద్రుడు ఆదివారం గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి హుటాహుటిన అహోబిలం గ్రామానికి చెరుకొని వీరభద్రుడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టీడీపీ ప్రభుత్వం ఎల్లవేళల మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టిడిపి నాయకులు గుడూరు సంజీవరాయుడు, ఎస్ఎల్‌బి రమణ, కార్యకర్తలు భూమా అభిమానులు్ పాల్గొన్నారు.

## స్నేహమేరా జీవితం..

**మంత్రాలయం, ఆగస్టు03, ప్రభాతవార్త ;**



స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అని చాటి చెప్పారు మంత్రాలయంలోని మిత్రులు. సంతోషంలో కాదు సంకటం వచ్చినప్పుడు ఆదున్నప్పుడే నిజమైన స్నేహానికి విలువ ఉంటుందని నిరూపించారు. వివరాల మేరకు.. మంత్రాలయం పట్టణానికి చెందిన భీమేష్ అనే తన మిత్రుడు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న తోటి పదో తరగతి మిత్రులు అందరూ కలిసి స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించారు. అందరూ కలిసి సుమారు రూ.60 వేలు నగదును జమ చేశారు. కెనరా బ్యాంకులో డిపాజిట్ చేసి సదరు బాండ్‌ను స్నేహితుడి భార్య రాధకు అందజేశరు. దీంతో వారు స్నేహం విలువ చాటి చెప్పారు ఇందుకు గానూ బాధితా కుటుంబ సభ్యులు సాయం చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ వాసవీ కన్నకా పరమేశ్వరిదేవి నూతన అలయ ప్రారంభోత్సవ వేడుకలు

**వెలుగోడు, ఆగస్టు03, ప్రభాతవార్త ;**



పట్టణంలోని శ్రీ వాసవీ కన్నకా పరమేశ్వరిదేవి నూతన అలయ పునఃప్రతిష్ట ప్రారంభోత్సవ వేడుకలు 4వతేది సోమవారం నుండి 6వతేది బుధవారం వరకు కొనసాగుతాయని అలయ కమిటీ సభ్యులు అదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ,స్వస్తి పుణ్యాహావాచనం,పంచగవ్య ప్రాసన, కంకణధారణ, ఋత్వికులవరణపూజ, గోపూజ, యాగశాలప్రవేశం, కలశస్థాపన, మూలమంత్ర జపాలు, యంత్ర శుద్ధి, చతుర్దా ్వరా పూజ,షోడశ స్తంభ పూజచ చండీ పారాయణం,నివేదన, మంత్ర పుష్పం అశ్వీరచనం తదితరపూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి గ్రామోత ్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం ప్రదోష పూజ, మృత్స్యంగ్రహణం, అంకురారోపణ పూజ, అఖండ దీపారాధన పూజ, అగ్నిప్రతిష్టాపన, మూల మంత్ర జపాలు,సాయందీక్షా హోమం, జలాధివాసం, వేదస్వస్తి,నివేదన, మంగళహారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు భారీ సంఖ్యలో సకాలంలో పూజా కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. ఈ వేడుకల్లో 6వతేది వాసవి మాత పెనుగొండ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ ప్రజ్ఞనంద సరస్వతి(బాలస్వామి) విచ్చేసి, వారిచే అధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు, అలయ నిర్మాణానికి సహాయ సహకాలు అందించిన ప్రతి ఒక్కరు పాల్గొని పునఃప్రారంభోత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. అలయాన్ని దీపాలతో అలకరించడం ప్రత్యేక అకర్షణీయంగా సంతరించుకుంది.

## అక్కిరెడ్డిపల్లె వద్ద నలుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

**కొలిమిగుండ్ల, ఆగస్టు 3, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని అక్కిరెడ్డిపల్లె గ్రామం వద్ద పేకాట అడుతున్నారన్న సమాచారంతో సిఐ తమసిబ్బందితో బహిరంగప్రదేశంలో అంక్కిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు లోపల బయట అంటూ పేకాట అడుతుండగా సిఐ తన సిబ్బందితో నలుగురిని అదుపులోకీ తీసుకొని వద్ద వున్న రూ.5,100లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## మహానంది క్షేత్రంలో వైస్ ఛాన్సులర్ పూజలు

**మహానంది, ఆగస్టు 3, ప్రభాతవార్తః**



మహానంది క్షేత్రంలో రాయలసీమ యూనివరి ్శటి వైస్ ఛాన్సులర్ ఉడత వెంకట బసవరాజు కుటుంబ సమేతంగా ఆదివారం మహానంది క్షేత్రంలో పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఏఈవో ఎ ర్రమల మధు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య ఆలయ ముఖద్వారం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామిని దర్శించుకొని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వవచనం పలికారు.

## మంత్రాలయంలో మన ఊరు -మన గుడి - మన బాధ్యత కార్యక్రమం

**మంత్రాలయం, ఆగస్టు03, ప్రభాతవార్త ;**



మంత్రాలయం తుంగభద్ర నది తీరాన మన ఊరు మన గుడి మన బాధ్యత అనే స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వంద మందికి పైగా తుంగభద్ర నదీ తీరతంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన తుంగభద్రా నదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు తెలిపారు. ఈ సంస్థ గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఆరాధన ఉత్సవాలకు ముందు వచ్చి తుంగభద్ర నదీ తీరాన్ని స్వచ్ఛదంగా శుభ్రం చేసి వెళ్తామని వారు తెలిపారు. ఈ స్వచ్ఛంద సంస్థలో డాక్టర్లు, ఇంజనీర్లు, రిటైర్డ్ ప్రభుత్వ అధికారులు పాల్గొని నదీ తీర ప్రాంతాన్ని శుభ్రపరిచారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యం

**గూడూరు,ఆగస్టు 3, ప్రభాతవార్త ః**



కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయని కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో ఆయా కాలనీలల్లో టీడీపీ శ్రేణులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు ఏడాది కాలం నుంచి కూటమి ప్రభుత్వం సాధించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ పాలన సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా కాలనీల్లోని ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నీ పరిష్కరించామన్నారు. ప్రభుత్వం అమలుపర్చిన అన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం, ఫించన్ల కార్యక్రమాలు ఎంతో విజయవంతం అయ్యావన్నారు. ఇందులో భాగంగా ఈనెల 15వ తేదిన మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కూడా త్వరలో ప్రారంభం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెట్టుకింద నారాయణ, కొండమీది కేశవులు, అయ్యవారి నాయుడు, తిక్కన్న, సురేష్,నాగరాజు, వెంకటేశ్వర్లు,, కట్టెల సుంకన్న, గుంటి రంగడు, చెట్టుకింద గోపాల్,ఎంజిబి యూత్ సభ్యులు నరసింహ, సురేంద్ర, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహానికన్న మిన్న లోకాన లేదంటున్న పూర్వపువిద్యార్థులు

**వెల్దుర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



స్నేహానికన్న మిన్న లోకాన లేదంటున్నారు 1988-89వ బ్యాచ్ పదోతరగతి పూర్వపు విద్యార్థులు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆదివారం వారు తమ చిన్ననాటి మిత్రులు ఇటీవలె స్వర్గస్తులవడంతో వారిని స్మరిస్తూ వారి పేరున మొక్కలు నాటారు. అనంతరం నిరుపేద అనాథ వృద్దులకు అన్నదానం చేశారు. నోరులేని మూగజీవాలకు పండ్లు అందించారు. స్నేహితులకు ఆపద వచ్చినప్పుడు తమ వంతుగా వారు సహాయ సహాకారాలు అందించారు. పూర్వపువిద్యార్థులలోని ఆడపిల్లలకు కష్టం వచ్చిందంటే సొంత అన్నల లాగా వెళ్లి వారి సమస్యలు సైతం పరిష్కరించారు. తమ స్నేహితులకే కాదు కష్టం వచ్చిందంటే విద్యార్థులకు, అనాథలకు, రోగులకు సేవ చేయడంలో ఆ బ్యాచ్‌కు చెందిన కొందరు ముందుంటారన్నది అందరికి తెలిసిన సత్యం. హరిసింహానాయుడు, షేక్షావలి, హరినాథ్, జయన్నఆచారి, పరమేష్, ఖలీల్(జెకె), ఉపాధ్యాయులు రామక్రిష్ణ, తిమ్మరాజు, ఆటో రామక్రిష్ణ పాల్గొన్నారు.

## శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ

**ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గురు ఆంజినేయశర్మ అధ్యక్షతన గ్రామ పెద్దలు,భక్త బృదము వేదపండితులు,ప్రాతకాల పూజ ప్రతిష్టహామం నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించడం జరిగింది.ఆదివారం ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మండల నాయకులు,వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో దాదాపు 100 కు పైగా బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మిగనూరు పట్టణం నుంచి పార్లపల్లి గ్రామానికి చేరుకొని,ప్రజలు నాయకులు వాల్మీకి విగ్రహం కు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమం లో సొగనూరు జగదీశ్,కడివేళ్ల గుంటేప్ప, తిమ్మాపురం వీర భద్రి,బోడబండ రామకృష్ణ, వాల్మీకి యూత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా ఎన్‌డీయే కూటమి ప్రభుత్వం..!

**– సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు – పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మండల కన్వీనర్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ**



**దేవనకొండ, ఆగస్టు03, ప్రభాతవార్త ;** ఎన్‌డీయే కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో మండల కన్వీనర్ విజయభాస్కరగౌడ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ మొదటి విడత కింద నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ఒక్కొక్క రైతుకు రూ.7 వేలు జమ చేసి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఓ వైపు రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతూ మరోవైపు ప్రజా, రైతు సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. రైతులు ఈ డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఎరువులు, విత్తనాలు అందించడం జరిగిందన్నారు. అలాగే ఇదే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కూడా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, గిడ్డయ్యగౌడ్, రాజగోపాల్‌గౌడ్, సర్పంచులు హనుమంతు, శేషిరెడ్డి, నాయకులు బాటమీద చిన్నవెంకప్ప, బాలమీద రాజు, కోలంట్ల రంగన్న, జనసేన నాయకులు రామాంజనేయులు, బీజేపీ నాయకులు వీరయ్య పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం అందించే వారే నిజమైన " స్నేహితులు "

**– డాక్టర్ రవికృష్ణ**



**నంద్యాల టెక్కె, 03 ఆగస్టు, ప్రభాతవార్త:** ఆపదలో ఆపన్న హస్తం అందించే వారే నిజమైన స్నేహితులని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ తెలిపారు. లయన్స్‌క్లబ్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సభ్యులు పరస్పరం ఫ్రెండ్‌షిప్ డే రిస్ట్ బ్యాండ్ కట్టుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్‌కు, దివ్యాంగుల సంక్షేమ సంఘానికి విశేష సేవలందిస్తున్న డాక్టర్ రవికృష్ణను గజమాల, శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ కులమతాల వర్గాలకు అతీతంగా ధనిక, పేద తేడాలు లేకుండా ఉండే స్వచ్ఛమైన స్నేహం జీవితాంతం నిలుస్తుందని గొప్ప స్నేహ బంధానికి శ్రీ కృష్ణుడు, కుచేలుడు గొప్ప తార్కాణంగా నిలుస్తున్నారని తెలిపారు. లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, రీజియన్ ఛైర్మెన్ సుధాకర్‌రెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీవీ.రమణయ్య, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామలింగం పాల్గొన్నారు.

## 5వ తేదిన ఉద్యోగుల సమస్యలపై "రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం"




**నంద్యాల టెక్కె, 03 ఆగస్టు, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ఈనెల 5వ తేది మంగళవారం 'రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప తెలిపారు. జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్.సూర్యనారాయణ పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యలతోపాటు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు గురించి రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందన్నారు. రాబోయే మూడునెలల పాటు జిల్లాలోని అన్ని తాలూకాలలోని వివిధ శాఖల పరిధిలో ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉద్యోగుల సమస్యలపై ఈ చర్చా వేదికల్లో చర్చించి రాష్ట్ర సంఘం ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 5న జరిగే కార్యక్రమంలో ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సుధాకర్‌ను సభ్యులు సన్మానించారు. జిల్లా కార్యదర్శి తిరుపాలయ్య, కోశాధికారి శ్రీనివాసులు, సహ అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్, ఫకృద్దీన్, విజయలక్ష్మీతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## షెడ్‌ను ధ్వంసము చేసిన స స్వార్థపరులు..



**కోవెలకుంట్ల, ఆగస్టు 3,ప్రభాతవార్త :** వాతావరణము అనుకూలించక సకాలంలో వర్షాలు కురువక పోవడముతో చాలా చోట్ల భూమిలోతేమ శాతము లేక రైతులు విల విలలాడుతున్నారు. రైతుల కోసంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూమిలో నీరు అడుగంటి పోవకుండా చేయడానికి కోట్లు ఖర్చు చేయడానికి శ్రమిస్తున్నాయి.నీటి శాతము పెంచడానికి వాటర్ షెడ్ పథకని మంజూరు చేసి షెడ్ డ్యాములు నిర్మించడానికి జిల్లా కలెక్టరు కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలని ఒక వైపు చెబుతుంటే నీరు నిల్వం చోట కొందరు స్వార్థపరులు లక్షలు వెచ్చించి నిర్మించిన షెక్‌డ్యాంలను ధ్వంసము చేస్తున్న వైనము కోవెలకుంట్ల మండలంలోని యంగోవిందిన్నె పొలంలో చోటు చేసుకుంది.వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలంలోని చిన్న కొపెర్ల మజరా గ్రామంలో ఉన్న యం.గోవిందిన్నె పొలం పెద్దకొపెర్ల పరిదిలో ఉంది, అక్కడ 2016.2017 మధ్య కాలంలో గ్రామల్లోని పొలాల్లో నీటి నిల్వలను పెంచేందుకు వాటర్ షెడ్ పథకము మంజూరు చేశారు. అందులో బాగంగా యం.గోవిందిన్నె గ్రామ పరిదిలో రూ 20లక్షలు ఖర్చు చేసి షెక్ డ్యాంలను నిర్మాణము చేపట్టారు. దీనితోచుట్టుపక్కల పొలాలు భూగర్బ జలాలు పెరిగాయి. దాని పరిదిలో ఉన్న పొలాల్లో రెండు పర్యాయాలు పంటలు పండించుకునే వారు. కాని ఇటీవల కొందరు స్వార్థపరులు షెక్ డ్యాంను ధ్వంసము చేశారని అ ప్రాంతములో ఉన్న రైతులు లబోదిబో అంటున్నారు. ఈవిషయంపై ఇటీవల జిల్లా కేంద్రములో జరిగే గ్రీవెన్సులో పిర్యాదు చేశామని రైతులు అంటున్నారు. దాదాపు నెల రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు లేవని వారు వాపోయారు. నీటి నిల్వలు లేని చోట కోట్లు ఖర్చు చేయడానికి కార్యచరణ చేస్తున్న ప్రభుత్వం నీరు ఉన్నచోట వాటిని కాపాడాలని కోరుతున్నారు.

## విద్యుత్ చార్జీల నిలువు దోపిడి అరికట్టాలి..

**: ఆగస్టు 5న నల్లకాలువ విద్యుత్ కార్యాలయం దగ్గర ధర్నా..**

**ఆత్మకూరు, ఆగస్టు03, ప్రభాతవార్త :**




విద్యుత్ చార్జీల నిలువు దోపిడి అరికట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కరివేన, కొత్తరామాపురం, నల్లకాల్వ, బాపనంతాపురం, కురుకుంద గ్రామాలలో కరపత్రాలు పంపిణి చేస్తూ పోరుబాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి బాటలో టిడిపి కూటమి ప్రభుత్వం నడుస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీల బారాలు తగ్గిస్తామని చెప్పి అదనపు బారాలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రణదీర్, వీరన్న, వెంకటేశ్వర్లు, మాబాష, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దూదేకులను గుర్తించింది తెలుగుదేశం పార్టీనే..



**చాగలమర్రి, ఆగస్టు 3, ప్రభాతవార్త ః** రాష్ట్రంలో దూదేకులను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని మండల నూర్‌బాషా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ మహబూబ్ బాష తెలిపారు. ఆదివారం స్థానిక బీసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుదేకులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దూదేకులు అభివృద్ధి చెందారంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమయిందన్నారు. కార్పొరేషన్‌కు ఒక మంచి వ్యక్తిని ఛైర మ్‌న్‌గా నియమించాలని కోరారు. అందుకు బీసీ సంక్షేమం తరుపున కృతజ్ఞతలు తెలపుకుంటున్నామన్నారు. బీసీ నాయకులు కండక్టర్ పీరయ్య, నాదేండ్ల బాబయ్య, ఉశేనయ్య, లాలయ్య పాల్గొన్నారు.

## నూతన కమిటీ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి




**నందికొట్కూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** పట్టణంలోని వినోద్ మిశ్రా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ టౌన్ మరియు మండల నూతన కమిటీని 21 సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శిగా బి.లక్ష్మిదేవి, మండల కార్యదర్శిగా కాటేపోగు సామన్న, అలాగే మండల కమిటీ ఎన్నిక అయినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలపై మోపుతున్న స్మార్ట్ మీటర్లు ఏర్పాటు, విద్యుత్ చార్జీల భారంపై ప్రజల పక్షాన పోరాడేందుకు నూతన కమిటీ నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. నాయకులు షేక్షావలి, బాస్కర్‌గౌడ్, వడ్డేరాజు, టి.భార్గవ్, మహబూబ్‌బాష, శివ, ఎల్లనాయుడు, సుధాకర్, మహిళా నాయకురాలు ఎస్.బీబీ, మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు,

## హాలహర్వి సర్పంచ్‌కు ఉత్తమ అవార్డు

**– గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం – ఉత్తమ సర్పంచ్ అవార్డుకు సర్పంచ్ మల్లికార్జున ఎంపిక – 15న ఢిల్లీలో పీఎం చేతులమీదుగా అవార్డు అందుకోనున్న సర్పంచ్**



**హాలహర్వి, ఆగస్టు03, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు కేంద్రం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కుళాయిలు తదితర అభివృద్ధి పనులు చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. సర్పంచ్ మల్లికార్జున చేసిన అభివృద్ధిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం హాలహర్వి సర్పంచ్‌ను ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈనెల 15వ తేదీన ఢిల్లీలో ఉత్తమ సర్పంచ్ అవార్డును మల్లికార్జున అందుకోనున్నారు. సర్పంచ్ మల్లికార్జున ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల అధికారులు, గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## సంకల్పదివస్ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించాలి

**కర్నూలు విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్త ః**



సంకల్పదివస్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ దక్షిణప్రాంత ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆదిత్య హైస్కూల్‌లో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కరపత్రాన్ని అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున కార్యకర్తల సమక్షంలో సంకల్ప దివస్ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజులు హైందవ శంఖారవ సభలో శ్రీచిన్నజీయర్ స్వామి ఆలయ విముక్తి కొరకు ప్రతిజ్ఞ చేయించిన డిక్లరేషన్ సమావేశంలో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రఖండ ఖండ ఉపఖండ స్థాయి సమావేశాల్లో ప్రతిజ్ఞ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో వరలక్ష్మీ వ్రతాలు, రక్షాబంధన్, స్థాపన దివస్ అఖండభారత సంకల్పదివస్ కార్యక్రమాల చర్చలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి, ఉపాధ్యక్షులు వాసుదేవయ్య, సామాజిక సమరస్థ విభాగ ప్రముఖ గోరంట్ల రమణ, శ్రీస్వాత్మానందస్వామి, ప్రాంత కోశాధికారి సందడి మహేశ్వర్, ప్రఖండ కార్యదర్శి రాంబాబు, జిల్లా కార్యకారిని ప్రఖండ కార్యకర్తలు మాతృమూర్తులు, దుర్గావాహినిలు పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కులను హరించేలా ప్రభుత్వం జీవో జారీ

**– ఏఐఎస్ఎఫ్ నాయకులు**



**దేవనకొండ, ఆగస్ట03, ప్రభాతవార్త ;** విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశం నిషేధం విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన జీవో కాపీలను స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణ కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థి సంఘాలపై అన్యాయంగా, రాజ్యాంగ విరుద్ధంగా నిషేధం విధించడం తగదన్నారు. ఇప్పటికైనా జీవోను రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ విద్యార్థి సంఘం నాయకులు మనోజ్, జావీద్, అంజి, రాజేష్, సాయి పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

**– మండలంలో 90.10 టన్నుల యూరియా స్టాకు – కావాల్సిన రైతులకు వెంటనే అందించేలా చర్యలు – ఏఓ ఉషారాణి**

**దేవనకొండ, ఆగస్టు03, ప్రభాతవార్త;**



రైతులకు అందుబాటులో యూరియా ఉందని, ఎక్కడా యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారిణి(ఏఓ) ఉషారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 90.10 టన్నుల యూరియా స్టాకు అందుబాటులో ఉందన్నారు. ప్రయివేట్ డీలర్లు, దేవనకొండ కోరమాండల్, దేవనకొండలోని కిషాన్‌మాల్, తెర్నెకల్ కోరమాండల్‌లో కూడా రైతులకు ఎమ్మార్పీ ధరలకే యూరియాను అందిస్తారన్నారు. ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు తీసుకొని వచ్చి డీబీటీ ద్వారా (వేలి ముద్ర) యూరియాను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అబ్దుల్‌సలాం, సిబ్బంది పాల్గొన్నారు.

## రాంకో కార్మికుడు మృతి



**కొలిమిగుండ్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త ః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామం వద్ద ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో రిగ్గర్‌గా పనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం లోతపుట్టి గ్రామానికి చెందిన దోలు ప్రద దాల్చిని (57) తండ్రి రుద్రయ్య అనే వ్యక్తి నిన్నదినం రూంలో పనిచేసుకుంటు కిందపడగా తలకు వెనుకవైపురక్తగాయం కాగ పక్కరూంలో ఉన్న కార్మికులు, సెక్యూరిటి సిబ్బంది కలిసి తాడిపత్రి ఆసుపత్రికి తరలించేలోపు మార్గమధ్యలో చనిపోయారు. మృతుని కుమారుడు దోల ప్రద యుగంధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సిఐ ఎం రమేష్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సంతానం లేని దంపతులకు కౌన్సెలింగ్

**– మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్**



**గడివేముల, ఆగస్టు03, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో ఆదివారంనాడు ప్రైమ్ ప్లస్ ఫెర్టిలిటీ సెంటర్ వారి ఆధ్వర్యంలో మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్, వైద్యురాలు అపురూప సంతానం లేని దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహించి ఆడవారికి మరియు మగవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహాలు జరిగి దాదాపు రెండు సంవత్సరాల నుంచి పది సంవత్సరాలకు పైగా ఉన్నవారు సంతానం కాలేదని దిగులు చెందరాదన్నారు. ప్రైమ్ ప్లస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో అనుభవం కలిగిన వైద్యులతో అత్యాధునిక పరికరాలతో అందరికీ అందుబాటులో ఉంటూ సంతానం లేని దంపతుల నిరుత్సాహ పడకుండా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి సంతానం కలిగేలా చికిత్స అందిస్తామన్నారు. రూ.25 వేలు విలువ గల పరీక్షలను సంతానం లేని దంపతులకు ఉచితంగా నిర్వహించామన్నారు. గడివేములలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 30 మందికి సంతానం లేని దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించామని మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. చాలామందికి గర్భసంచిలోని సమస్యలు, వీర్యకణాల సమస్యలు నీటి బుడగల సమస్యలు ఉన్నాయని తెలిపారు. సంతానం లేనివారు ధైర్యంగా ఉండాలని, సంతానం లేని వారికి కర్నూలులోని ప్రైమ్ ప్లస్ ఫెర్టిలిటీలో అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన 30 మంది సంతానం లేని దంపతులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## ముళ్లకంపలను తొలగింపుకు చర్యలు

**– జేసీబీని ఏర్పాటు చేసి పనులు చేయించిన టీడీపీ నాయకులు – హర్షం వ్యక్తం చేసిన రైతులు**



**కౌతాళంరూరల్, ఆగస్టు03, ప్రభాతవార్త ;** మండలంలోని కాత్రికి గ్రామ పొలాలకు వెళ్లే దారిలో ముళ్ల కంపలతో గుంతలు పడి రైతులకు చాలా ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయులు చూడి ఉలిగయ్య దృష్టికి రైతులు తీసుకెళ్లారు. స్పందించిన వారు వెంటనే సొంత డబ్బులను వెచ్చించి జేసీబీని ఏర్పాటు చేసి ముళ్ల కంపలను తొలగించారు. గుంతలను పూడ్చారు. టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ చంద్ర, ఈరన్న, కె.బసవరాజు, ఈరప్ప తదితరులు దగ్గరుండి పనులు చేయించారు. రోడ్డును బాగు చేసి ముళ్లకంపలను తొలగించడంతో రైతులు, గ్రామస్తులు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తమదృష్టికి తీసుకురావాలన్నారు.

## రోడ్డుభద్రత నియమాలు పాటించండి - సురక్షితంగా గమ్యం చేరుకోండి

**– ఎస్ఐ మహమ్మద్ రఫీ**



**రుద్రవరం, ఆగస్టు 3, ప్రభాతవార్త ః** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ మహమ్మద్ రఫీ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని అమ్మ వారిశాల నాలుగురోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాన్ని నడిపే ప్రతిఒక్కరు లైసెన్సు కలిగి ఉండాలన్నారుజ మద్యం సేవించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. ఆటల్లో బైకులపై లెక్కకుమించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. వాహనాలకు తప్పనిసరిగా సరైన గుర్తింపు పత్రాలు ఉండాలన్నారు. ఏవరైనా మద్యం సెవించి వాహనాలు నడిపితే అటువంటి వారిపై డ్రంక్ అండ్ డ్రై కేసు నమోదుచేస్తామన్నారు. మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వరాదన్నారు. అలా చేస్తే అటువంటి వాహనదారులపై జరిమాన తప్పదన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డుభద్రత నియమాలు పాటిస్తు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలన్నారు. ఈతనిఖీల్లో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడుకి ఘన సన్మానం



**నందికొట్కూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా పరిసత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తు పదవి విరమణ చేసిన ప్రధానోపాధ్యాయుడు అక్కెం నరహారిదాస్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతు ప్రధానోపాధ్యాయుడుగా ఉపాధ్యాయునిగా నరహారిదాస్ ఎంతో అంకిత భావంతో నిబద్దతతో విద్యా భోధన చేసి పలువురి చిన్నారుల జీవితాలలో వెలుగు నింపి ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం వాల్మీకి సంఘం నాయకులు గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు అభివృద్ధికి కృషి చేస్తాం..!

**: ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ వీరభద్ర గౌడ్**



**హోళగుంద, ఆగష్టు 3, ప్రభాతవార్త :** దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవాలయం కృషి చేస్తానని ఆలూరు తెలుగు దేశంపార్టీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు ఈ సందర్భంగా శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం దేవరగట్టు శ్రీమళా మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా దాదాపు ఆరు కిలోమీటర్ల వరకు బిటీ రోడ్డు మూడు కోట్ల 86 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ఒక కోటి 10 లక్షల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశామని త్వరలోనే పనులు కూడా ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతామని వారు తెలిపారు. అలాగే తమ కుటుంబంలో దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తూనే వస్తున్నామని వారు తెలిపారు. అనంతరం దేవరగట్టు శ్రీమళా మల్లేశ్వరస్వామి వారిని వారి సోదరులు పెద్దలు, పారిశ్రామిక వేత్త గొ.సోమశేకర్ గౌడ్ జనార్దన్ గౌడ్, అమరేశ్ గౌడ్, కుమార్ గౌడ్ తనయులు మల్లికార్జున గౌడ్ రాజాగౌడ్, రవి గౌడ్. ఇతరు సోదరులు శ్రావణమాసం సందర్భంగా శ్రీమళా మల్లేశ్వరస్వామి వారికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్క బడులను చెల్లించుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో మంచి వర్షాలు కురిసి పంట దిగుడులు బాగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుకున్నారన్నారు అనంతరం దేవాలయ నికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈకార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల టిడిపి నాయకులతో పాటు ఆలూరు నియోజకవర్గ వివిధ మండలాల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ లు ఎంపీటీసీలు, తెలుగుయువతటీఎన్ఎస్ఎఫ్ సిపిఎం ఆర్మీ టిడిపి సోషల్ మీడియా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జాతీయ అవయవదాన దినోత్సవం

**: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు**

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 3 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆగస్టు 3న జరిగిన 15వ భారతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా అంగ్ దాన్ జీవన్ సంజీవని అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని ఈరోజు జాతీయ అవయవదానం దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవయవదానం కోసం ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్టర్ చేసుకొని అవయవదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. అవయవ దానం వల్ల కొన్ని కుటుంబాలలో వెలుగు నిస్తుందని అన్నారు. అవయవ దానం చేయండి ప్రాణదాతలు అవ్వండి అని అన్నారు. అందుకే అన్ని దానాల్లోకెల్లా అవయవదానం గొప్పది అని అన్నారు. మనిషి మరణించిన తర్వాత దేహం మట్టిలో కలిసిపోతుంది, ఆ వ్యక్తి



అవయవాలను అవసరమైన వారికి అమరిస్తే మరి కొంతమందికి జీవితానికి పునర్జన్మ లభిస్తుందని అన్నారు. ఓ వ్యక్తి నుంచి అవయవాలు సేకరించి చేయడం వలన 8 మంది జీవితాలలో వెలుగు నింపుతుందని అన్నారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదంలో ఎంతో మంది మరణిస్తున్నారు బ్రెయిన్ డెత్ తో మరణించిన వారు మరియు ఇతర కారణాలతో మరణించే వారు ఇలా చాలామంది ఉంటున్నారు వారి అవయవాలు ఇతర వారికి ఇవ్వడం ద్వారా పునర్జన్మనీ ప్రసాదించడం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ డా.శ్రీరాములు, అడ్మినిస్ట్రేటర్, సింధుసుబ్రహ్మణ్యం, యూరాలజీ ఇంచార్జ్ ప్రొఫెసర్, డాక్టర్ ముత్యశ్రీ, నెఫ్రాలజీ అసోసియేట్ ప్రొఫెసర్, డా. వెంకటప్పకిరెడ్డి, హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్ డా.సునీల్ ప్రశాంత్, మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**- అబార్షన్ చేసిన ఆర్.ఎం.పి.ని కఠినంగా శిక్షించాలి : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి**

**నందికొట్కూరు, ఆగష్టు 3, ప్రభాతవార్త:** నిభంధనలకు విరుద్ధంగా స్కానింగ్ చేసి లింగనిర్ధారణ చేసి ఓ నిండు ప్రాణినిని బలి తీసుకున్న స్కానింగ్ సెంటర్ యాజమాన్యాన్ని, అబార్షన్ చేసిన ఆర్.ఎం.పి.కఠినంగా శిక్షించాలని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు పగిడ్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన మహిళకు మూడవ సారి కూడ ఆడపిల్ల ఉడుతుందని స్కానింగ్ లో తేలడంతో ఆమె నందికొట్కూరులోని



ఆర్.ఎం.పి. అబార్షన్ చేయడంతో వికటించి మహిళ మృతి చెందిందని ఇందుకు భాధ్యులైన స్కానింగ్ సెంటర్‌పై అలాగే ఆర్.ఎం.పి.ని అరెస్టు చేసిన కఠినంగా శిక్షించాలన్నారు. ఆడపిల్ల పుడుతుందని ఇలాంటి సంఘటనలు పాల్పడితే చివరికి ఆడపిల్లలు దొరకరని ఇది చాల సిగ్గుచేటని, ఇది జాతీయస్థాయిలలో తీవ్రంగా చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంఘటనపై పోలీసులు తీసుకున్న చర్యలను బైరెడ్డి అభినంధించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ఉరుకుంద ఈరన్నస్వామి వారి సన్నిధిలో రాంపురం సోదరులు

**- కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు**

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**



**కౌతాళం, ఆగస్టు03, ప్రభాతవార్త;** ప్రసిద్ధ గాంచిన మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి (లక్ష్మినరసింహ స్వామి) వారిని ఆదివారం రాంపురం సోదరులు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు వై.సీతారామరెడ్డిలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నరు. వారికి ఆలయ ఈవో విజయరాజు అర్చకులతో పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. స్వామివారికి వారు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులకు గౌరవ్రదంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈవో శ్రావణమాసం సందర్భంగా చేపట్టిన చర్యలను ఎమ్మెల్యేకు చూపిస్తూ వివరించారు. అనంతరం మండలం లోని బుదుమలదొడ్డి ఆంజనేయస్వామి వారిని వారు దర్శించు కన్నారు. వీరి వెంట వైఎస్సార్సీపీ జిల్లా నాయకులు పురుషోత్తం రెడ్డ, వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ ప్రహ్లాద్ ఆచారి, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఉసేని, లింగన్నగౌడ, పాల్ దినకర్, ఇద్రూజ్ బాషా, వడ్డే రాము, రమేష్, మూకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను అందుకోలేకపోయిన పింఛన్‌దారులు..?



**కౌతాళం, ఆగస్టు03, ప్రభాతవార్త;** మండలంలో కూటమి ప్రభుత్వం 99 వితంతు పింఛన్లను మంజూరు చేసింది. ప్రభుత్వం చెప్పిన విధంగా 1వ తేదీనే కొత్త పింఛన్‌దారులకు సచివాలయ సిబ్బంది ఉదయానే పింఛన్ నగదును నాయకుల చేతులమీదుగా ఫోటో తీసి అందజేశారు. ఇంతవరకు బాగానే ఉంది. పింఛన్ నగదును తీసుకున్నామని ఆనందించేలోపే తీసుకున్న నగదును లబ్ధిదారుల నుంచి ప్రభుత్వం పేరు చెప్పి, కొందరు ఆగంతకులు అధికారుల పేరు చెప్పి లాగేసుకున్నారు. అంతటితో ఆగకుండా ఈ విషయాన్ని బయటకు చెబితే ఇదే మీకు చివరి పింఛన్ అవుతుందని బెదిరించినట్లు సమాచారం. వివిధ గ్రామాల్లో కొంతమంది లబ్ధిదారులను విచారించగా వారు డబ్బు తీసుకున్న మాట వాస్తవమేగానీ ఈ విషయం బయటకు చెబితే మమ్మల్ని ఇబ్బంది పెడతారేమోనని భయపడుతున్నామని వారు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి లబ్ధిదారులకు చెందాల్సిన పింఛన్ నగదును అందేలా చూడాలని నదిచాగి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ మండల ప్రధాన కార్యదర్శి లింగన్నగౌడ్ అధికారులను కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి, అలాగే మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రైతు ఆత్మహత్య



**క్రిష్ణగిరి, ఆగస్టు3, ప్రభాతవార్త :** మండల పరిదిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన బోయ మాదన్న (55) అనే వ్యక్తి అప్పుల బాధ తాళలేక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకొని మరణించినాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పోయిన నెల 31వ తారీఖున పత్తి చెనులో పనికి వెళ్లి పంట సరిగా లేకపోవడంతో దిగులు చెంది చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించక పోవడంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినాడు. కుటుంబసభ్యులు గమనించి కోడుమూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స నిమిత్తం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక ఆదివారం మరణించినాడు. కుమారుడు బోయ మధు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.

## అహోబిలంలో పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం

**- కాలువ నిండి రోడ్డెక్కిన మురికి నీరు**

**- కాలనీ యువత శ్రమదానం**



**ఆళ్లగడ్డ, ఆగష్టు 3, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్యంతో డ్రైనేజి కాల్వలు నిండి మురికికూపాలుగా మారాయి. స్థానిక రామాలయం సమీపంలో మురుగుకాల్వలు నిండి మురుగునీరు రోడ్డెక్కి పారుతున్నాయి. కాలనీ వాసులు స్థానిక పంచాయితీ అధికారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం ఆదివారం కాలనీలోని యువకులు శ్రమదానం చేసి మురుగునీటి కాల్వలను శుభ్రం చేసుకునాన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని డ్రైనేజి కాల్వలకు ఉన్న ఆటంకాలు తొలగించి కాల్వలను శుభ్రం చేసి ప్రజలను మురికి నీరు వలన రోగాల నుండి కాపాడాలని కోరారు.

## పోలీస్ విధులు మెచ్చి హర్షం.. సన్మానం

**: శాంతిభద్రతల పరిరక్షణే ముఖ్యదేయం పత్తికొండ డిఎస్పి బి వెంకటరామయ్య**



**చిప్పగిరి, ఆగస్టు, 03, ప్రభాతవార్త :** పత్తికొండ ,గుంతకల్, సబ్ డివిజన్లో పోలీసులు విధులను మెచ్చి ఘన సన్మానం చేసినట్లు పత్తికొండ డిఎస్పి బోయ గడ్డ వెంకటరామయ్య పేర్కొన్నారు. ఆదివారం గుంతకల్లులో డీఎస్పీ నివాసగృహం లో పోలీసు ఉన్నతాధికారులకు ఘన సన్మానం నిర్వహించారు. జులై 31న గుంతకల్లు లో పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య కూతురు వర్షిని, సాయికిరణ్ వివాహము బళ్లారి ఉరవకొండ ఆదోని రోడ్ల కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి కర్నూలు అనంతపురం జిల్లాల నుండి డిఐజి కోయ ప్రవీణ్, ఎస్పి విక్రాంత్ పాటిల్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, విజిలెన్స్ ఎస్పి, కర్నూలు, నంద్యాల, ఆళ్లగడ్డ, పత్తికొండ, ఆదోని, గుంతకల్లు, ఉరవకొండ, గుత్తి, కళ్యాణదుర్గం, తాడిపత్రి, బళ్లారి, అనంతపురం, తదితర నుండి వేల సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన అఖిలపక్ష రాజకీయ నాయకులు, పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, రాయదుర్గము ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీంతో బళ్లారి, ఆదోని, ఉరవకొండ, అనంతపురం, గుంతకల్లు రహదారులు పూర్తిగా ట్రాఫిక్ ఏర్పడింది. దీంతో గుంతకల్లు సబ్ డివిజన్లో పోలీసులు డిఎస్పి శ్రీనివాసులు, మస్తాన్ , మనోహర్, తదితర సీఐలు, ఎస్ఐలు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఘనంగా విధులు నిర్వహించి శభాష్ పోలీస్ అని ప్రజలు మెచ్చే విధంగా విధులు నిర్వహించారు. దీంతో



ఆదివారం పోలీసు ఉన్నతాధికారులకు డిఎస్పి వెంకటరామయ్య స్వగృహంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి, విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పత్తికొండ గుంతకల్లు డిఎస్పీలు వెంకటరామయ్య, శ్రీనివాసులు మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా సబ్ డివిజన్లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసు విధుల పట్ల, చర్యల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు మస్తాన్వలి, మధుసూదన్, జయన్న, పులి శేఖర్, ఎస్ఐలు, దిలీప్ కుమార్, మహబూబ్ బాషా,మారుతి, రాజ కుళ్లాయప్ప, పోలీసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**: హాజరుకానున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**: అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబరు 1100కు సంప్రదించవచ్చు**



**ఆత్మకూరు, ఆగష్టు03, ప్రభాతవార్త:** ఈనెల 4న సోమవారం ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11.30గంటలకు ఆత్మకూరు ఆర్డిఓ కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుంది. జిల్లా అధికారులందరు ఉదయం 11గంటలకు ఈ కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ప్రజలు, తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. నంద్యాల కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయలో ప్రజా పిర్యాదుల పరిష్కారవేదిక యాదావిదిగా విజ్ఞప్తులు స్వీకరిస్తారని చెప్పారు.

## గోనెగండ్లలో వికసించిన శ్రీకృష్ణపరమాత్మ(రాఖీ)పుష్పం



**గోనెగండ్ల, ఆగస్టు, 3, ప్రభాతవార్త** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆరుదైన శ్రీకృష్ణపరమాత్మ(రాఖీ) పుష్పాలు ఆదివారం వికసించాయి. గోనెగండ్లలో డిప్యూటీ తహశీల్దార్ గురురాజారావు పెరట్లో పుష్పాలు వికసించి కనువిందు చేస్తున్నాయి. కొందరు ఈ పుష్పాలను శ్రీకృష్ణ పుష్పాలని, మరికొందరు కౌరవ, ఆండువ పుష్పాలని, ఇంకొందరు శ్రామణమాసంలో ఎక్కువగా వికసిస్తున్నాయి. కావునా రాఖీ పుష్పాలని పిలుస్తున్నారు. ఈ సందర్భంగా గురురాజారావు మాట్లాడుతూ ఈ పుష్పాలను కొమ్మ నుండి వేరుచేసిన అరగంట తర్వాత సుగంధ పరిమళం వెదజల్లుతుందన్నారు. ఈ పుష్పాలను దైవానికి మాత్రమే సమర్పిస్తామని తెలిపారు. వికసించిన ఈ పుష్పాలను చేసేందుకు గ్రామస్థులు ఆసక్తి కనబరిచారు.

## నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ సెర్చ్

**: వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలి**

**: 65మోటర్ సైకిళ్లు, 5ఆటోలు, 60క్వార్టర్ బాటిళ్లు, 10లీటర్ల నాటుసారా స్వాదీనం**

**: జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్‌ల ఆదేశాలతో కార్డెన్ సెర్చ్**



**ఆత్మకూరు, ఆగష్టు03, ప్రభాతవార్త:** నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్ కుమార్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ ఆదేశాలతో ఆత్మకూరు అర్బన్, ఆత్మకూరు రూరల్, సర్కిల్ పరిధిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా తెల్లవారు జామున ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో నందికొట్కూరు, బ్రహ్మణకొట్కూరు, ఆత్మకూరు టౌన్, పాములపాడు పోలీసు స్టేషన్‌ల పరిధిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. 65మోటర్ సైకిళ్లు, 5ఆటోలు, 60క్వార్టర్ బాటిళ్లు, 10లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. పాములపాడు మండలంలో ఎస్ఐ సురేష్ సహకారంతో సరైన ధ్రువపత్రాలు లేని 09మోటర్ సైకిళ్లు, 12 క్వాటర్ బాటిళ్లు స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నందికొట్కూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, బ్రహ్మణకొట్కూరు సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో బొల్లవరం గ్రామంలో రికార్డులు లేని 12



బైకులు, 30 క్వార్టర్ బాటిళ్లు, 05బీర్లు స్వాదీనం చేసుకున్నారు. నందికొట్కూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శికారిపేట నందు సరైన ధ్రువపత్రాలు లేని 05 ఆటోలు, 05 బైకులు, 10లీటర్ల నాటుసారాయి స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి, అసాంఘిక కార్యక్రమలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ నిరంతరం జరుగుతాయని, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలి



**వెల్దుర్తి, ఆగష్టు3, ప్రభాతవార్త** గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలని ఎమ్మార్పీ ఎస్.ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్, సుభాష్‌చంద్ర అన్నారు. స్థానిక ఎమ్మార్పీ ఎస్ కార్యాలయంలో ఆదివారం వారు జిల్లా,మండల నాయకులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి అయ్యిందని ఇప్పటివరకు ఏయే గ్రామాల్లో ఇంకా జెండా ఆవిష్కరణలు జరగలేదో వెంటనే జెండా ఆవిష్కరణాలు చేయాలని ఆయా గ్రామాల నాయకులకు సూచించారు. నిరుపేదలు, ఎస్సీ వర్గీకరణకై ఎన్నో పోరాటాలు చేసిన ఘనత మందక్రిష్ణ అన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందక్రిష్ణ అన్నఈనెల16 కర్నూలు జిల్లాకు వస్తున్నారని ఉమ్మడి జిల్లాలలోని మండలాలు,గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లానాయకులు ఒడారి హనుమవంతు, నాయకులు భీమప్ప, బజారు, నాయకంటి గిడ్డయ్య, మండల నాయకులు దేవదానం, పవన్, మధుశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగలు.. అరెస్టు



**: ఐదు తులాల బంగారు నగలు స్వాధీనం**

**ప్యాపిలి ఆగష్టు3ప్రభాతవార్త:** మండలంలోని హుసేనాపురం, మామిళ్ళకుంట గ్రామాల్లో దొంగతనాలు చేసిన ఇద్దరు వ్యక్తులకు అరెస్టు చేసినట్లు సీఐ వెంకట్రామిరెడ్డి తెలిపారు. జలదుర్గం పోలీసుస్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 13న హుసేనాపురం గ్రామానికి చెందిన శంకర్ నాయక్ ఇంటి తాళాలను పగులకొట్టి ఒక లాంగ్ చైన్, ఒక జత చెవి కమ్మలు, రెండు జతల కాళ్ల పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా మే 19న హుసేనాపురం గ్రామంలో రాశిపోగుల నాగరాజు ఇంటి తాళాలను పగులకొట్టి ఒక జత బంగారు కమ్మలు, ముక్కు పుడక, ఒక లక్ష్మి డాలర్ ను చోరీ చేశారని వివరించారు. జూలై 7 నమామిళ్ళకుంట గ్రామానికి చెంది నఎర్రగుంట్ల రామాంజనేయులు ఇంటి తాళాలను పగులకొట్టి ఒక సాదా చైన్,చెవి మాటీలు, బుట్ట కమ్మలు, లక్ష్మీ బిళ్ళ, ఉంగరాలు, మూడు జతల కాళ్ల పట్టీలు దొంగతనం చేశారని తెలిపారు. దొంగతనాలు చేసిన బావిపల్లె క్రాస్ రోడ్డు వద్ద అనంతపురం జిల్లా యాడికి పట్టణానికి చెందిన రాజా కుళ్ళాయప్ప, గుత్తి మండలంలో తొండపాడు గ్రామానికి చెందిన మునగాల సుంకన్నను అరెస్టు చేసి వారి నుండి ఐదు తులాల బంగారు నగలు, 20తులాల వెండి పట్టీలను స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో సైకిళ్లపై తిరుగుతూ గ్యాస్ స్టౌ,బీరువాల రిపేరి అని తిరుగుతూ తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలు చేస్తున్నారని వివరించారు. తాడిపత్రిలో రెండు, యాడికి, గుంతకల్లు పోలీసు స్టేషనులో కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై నాగార్జున, సిబ్బంది నీలకంఠ, రమణ, మాధవరెడ్డి, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు...

## స్వచ్ఛ భారత్.. స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వచ్ ఆదోని..!

**: సుల్తాన్ పురం గ్రామం. ను దత్తత తీసుకున్న గుడిసె అది కృష్ణ మ్మ**

**: గ్రామ అభివృద్దె ధ్యేయంగా పనిచేయాలని పిలుపు**



**ఆదోని రూరల్ ఆగష్టు 3 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం పరిసర ప్రాంతాలు దత్తత తీసుకున్న ..గ్రామ అభివృద్ధి బాటలో సుల్తాన్పురం గ్రామంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మరియు ఆదోని మాజీ టిడిపి ఇన్చార్జి గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొనడం జరిగింది. దత్తత తీసుకున్న ఆ గ్రామంలో అభివృద్ధి బాటలో ముఖ్య లక్ష్యంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని కాలనీ వాసులతో కలిసి పర్యటించి ప్రజలకు స్వచ్ఛభారత్ గురించి అవగాహన కల్పించడంలో ఎంతో శ్రమించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రజలను మార్పు రావాలని ముఖ్య ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామంలో చేయడం జరిగింది.. ప్రజలు యొక్క సమస్యలను తెలుసుకొని డ్రైనేజీ మరియు రోడ్లు త్రాగునీటి సమస్య అన్నిటిని ప్రమాదృష్టికి తీసుకొని వచ్చి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరించడంలో మేము ప్రోత్సహిస్తాం. ఈ కార్యక్రమంలో గుడిసె కృష్ణమ్మ సేవా సైన్యం టీం, టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు ఎక్స్ ఎంపీపీ మురళి కమిటీ మాజీ సర్పంచ్ మాధవ్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్ మండి గిరి బాబురావు, అలసంద గుత్త రాజశేఖర్, మహదేవ్, రాఘవరెడ్డి భరత్ వీరేష్ నాగరాజ్ లక్ష్మీనారాయణ. వెంకటేష్. దేవేంద్ర కుప్పగల్ హనుమంత్. ఆంజనేయులు. రామాంజనేయులు. నాగలాపురం శ్రీరాములు. నరసప్ప చిన్న ఈరన్న. అబ్దుల్ విజయ్ చిట్టి వెంకట్ నారాయణ పురుషోత్తం బ్రహ్మయ్య తిక్క స్వామి గనేకల్ బంగారు బాబు సవరయ్య ఎల్లప్ప మల్లయ్య చిన్న లక్ష్మయ్య తిమ్మప్ప సుల్తాన్ పురం సుధాకర్, భాష, గ్రామ యూత్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం రాఘవేంద్రస్వామి సన్నిధిలో విజయవాడ జిల్లా కలెక్టర్

**మంత్రాలయం, ఆగస్టు03, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై విజయవాడ జిల్లా కలెక్టర్ రాంశంకర్‌నాయక్ ఆదివారం మంత్రాలయంకు విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మంగళహారతి ఇచ్చారు. అనంతరం కలెక్టర్ శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల పుష్ప మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు. వీరి వెంట తహసీల్దార్ రమాదేవి, ఆర్ఐ జనార్ధన్, వీఆర్వో భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

**- మంత్రాలయం రాఘవేంద్రస్వామివారిని దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే**

మంత్రాలయం రాఘవేంద్రస్వామివారిని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు పీఆర్వో హోన్నళ్లి వ్యాసరాజ్ ఆచార్ శ్రీమఠం సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు. శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామిజీ వీఐపీ శేషవస్త్రం, ఫల మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

